# పరిశుద్ధ జీవితము

## **SEMINAR** (Dec 8, 2008)

1. ఒక విశ్వాసి తన పరిశుద్ధతను పరీక్షించుకొను విధానము (18 వచనాలు, 50 పాపములు)
2. పరిశుద్ధ జీవితమునకు ఉదాహరణలు (3)
3. ఏ విధముగా పరిశుద్ధతను పొందగలము (7 మార్గములు)
4. పరిశుద్ధత ఎందుకు అవసరము (9 అవసరతలు)
5. పరిశుద్ధతను గూర్చి దేవుని వాగ్దానాములు (2)
6. పరిశుద్ధతను గూర్చిన ముఖ్యమైన హెచ్చరికలు (2)
7. ముగింపు (1)

### 1. ఒక విశ్వాసి తన పరిశుద్ధతను పరీక్షించుకొను విధానము

1.1 **1కొరింథి 5:6,7 -** మీరు అతిశయపడుట మంచిది కాదు. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి.

1.2 **1కొరింథి 9:27 -** గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను.

1.3 **2కొరింథి 8:21 -** ఏలయనగా ప్రభువు దృష్టియందు మాత్రమే గాక, మనుష్యుల దృష్టియందును యోగ్యమైన వాటిని గూర్చి శ్రద్ధగా ఆలోచించుకొనుచున్నాను.

1.4 **అపో॥కా॥ 24:16 -** నేనును దేవునియెడలను మనుష్యులయెడలను ఎల్లప్పుడు నా మనసాక్షి నిర్దోషమైనదిగా ఉండునట్లు అభ్యాసము చేసికొనుచున్నాను.

1.5 **కీర్తనలు 51:10 -** దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.

1.6 **1తిమోతి 4:12 -** మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము.

1.7 **1యోహాను 3:20 -** దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు. గనుక మన హృదయము ఏ యే విషయములలో మన యందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతిపరచుకొందము.

1.8 **1కొరింథీ 8:12 -** సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనసాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తుకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు.

1.9 **2కొరింథీ 11:3 -** సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులను చెరుపబడి క్రీస్తు ఎడల నున్న సరళతనుండియు పవిత్రతనుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను.

1.10 **1 సమూ 12:23 -** నా మట్టుకు నేను మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానుట వలన యెహోవాకు విరోధము పాపము చేసినవాడ నగుదును. అది నాకు దూరమగునుగాక.

1.11 **1 సమూ 15:23 -** తిరుగుబాటు చేయుట సోదెచెప్పుట యను పాపముతో సమానము. మూర్ఖతను అగపరచుట మాయావిగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము.

1.12 **కీర్తనలు 39:1 -** నా నాలుకతో పాపము చేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును.

1.13 **దానియేలు 9:20 -** నేను ఇంక పలుకుచు ప్రార్థన చేయుచు, పవిత్ర పర్వతము కొరకు నా దేవుడైన యెహోవా యెదుట నా పాపమును నా జనముయొక్క పాపమును ఒప్పుకొనుచు నా దేవుని విజ్ఞాపన చేయుచుంటిని.

1.14 **యోహాను 8:34 -** అందుకు యేసు పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

1.15 **1 కొరింథీ 6:18 -** మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది కాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు.

1.16 **ఎఫెసీ. 4:26 -** కోపపడుడి గాని పాపము చేయకుడి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.

1.17 **యాకోబు 2:9 -** మీరు పక్షపాతము గలవారైతే ధర్మశాస్త్రము వలన అపరాధులని తీర్చబడి పాపము చేయువారగుదురు.

1.18 **యోవేలు 2:13 -** మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములు గలవాడును, శాంతమూర్తియు అత్యంత కృపగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి.

1.19. 50 రకముల పాపములు

| | | |
|---|---|---|
| 1. ఆగ్రహము | 18. దూషణ | 35. మత్తతలు |
| 2. అబద్ధమాడుట | 19. ద్రోహులు | 36. మత్సరములు |
| 3. అభిచారము | 20. దురాశ | 37. మత్తు కలిగియుండుట |
| 4. అహంకారము | 21. దుష్టత్వము | 38. మూర్ఖులు |
| 5. అజితేంద్రియము | 22. ద్వేషులు | 39. నరహంతుకులు |
| 6. అల్లరితో కూడిన ఆటపాటలు | 23. గర్వాంధము | 40. నేత్రాశ |
| 7. అనురాగహితులు | 24. జీవపుడంభము | 41. పోకిరి చేష్టలు |
| 8. అపవాదకులు | 25. కామవిలాసము | 42. పిరికివారు |
| 9. అపవిత్రత | 26. కక్షలు | 43. సజన ద్వేషులు |
| 10. అసహ్యులు | 27. కలహము | 44. శరీరాశ |
| 11. అసూయలు | 28. కామాతురత | 45. స్వార్థ ప్రియులు |
| 12. అతిద్వేషులు | 29. కపటము | 46. తలిదండ్రులుకు అవిధేయులు |
| 13. అవిశ్వాసులు | 30. కోపము | 47. వేషధారణ |
| 14. భేదములు కల్పించువారు | 31. క్రోధము | 48. విగ్రహారాధన |
| 15. బింకములాడువారు | 32. క్రూరత్వము | 49. విమతములు |
| 16. బూతులు | 33. కృతజ్ఞత లేకుండుట | 50. వ్యభిచారము |
| 17. ధనాపేక్ష | 34. మాంత్రికులు | |

## 2. పరిశుద్ధ జీవితమునకు ఉదాహరణలు

2.1 **మార్కు 6:19,20 -** హేరోదియ బాప్తీస్మమిచ్చు యోహాను మీద పగపట్టి అతని చంపగోరెను కాని ఆమె చేత గాకపోయెను. ఎందుకనగా యోహాను నీతిమంతుడును పరిశుద్ధుడునగు మనుష్యుడని హేరోదు ఎరిగి, అతనికి భయపడి అతనికి భయపడి అతని కాపాడుచు వచ్చెను మరియు అతని మాటలు వినినపుడు ఏమి చేయను తోచక పోయెను.

2.2 **లూకా 1:75 -** దేవుడు ఆదినుండి పరిశుద్ధుల నోట పలికించెను.

2.3 **1 పేతురు 3:5 -** అటువలె పూర్వము దేవునిని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుటచేత తమ్మునుతాము అలకరించుకొనిరి.

2.4 **1 పేతురు 1:14-16 -** నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది.

# 3. ఏ విధముగా పరిశుద్ధతను పొందగలము

<u>దేవుని ద్వారా</u>

3.1 **నిర్గమ 31:13 -** మిమ్మును పరిశుద్ధ పరచు యెహోవాను నేనే.

3.2 **లేవి 20:8 -** నేను మిమ్మును పరిశుద్ధ పరచు యెహోవాను.

3.3 **1 కొరింథీ 1:31 -** అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా క్రీస్తు మనకు జ్ఞానమును నీతియు, పరిశుద్ధతయు, విమోచనమునాయెను.

<u>యేసుక్రీస్తు ద్వారా</u>

3.4 **హెబ్రీ 10:14 -** ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచుబడువారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.

3.5 **హెబ్రీ 10:10 -** యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.

3.6 **కొలస్సీ 1:22 -** తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను.

3.7 **1 కొరింథీ 6:11 -** ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

3.8 **1 పేతురు 1:2 -** తండ్రియైన దేవుని భవిష్యద్ జ్ఞానమును బట్టి ఆత్మ వలన పరిశుద్ధత పొందినవారై...

<u>రక్తము ద్వారా</u>

3.9 **హెబ్రీ 13:12 -** కావున యేసు కూడ తన స్వరక్తముచేత ప్రజలను పరిశుద్ధ పరచుటకై గవిని యెదుట శ్రమపొందెను.

3.10 **1 యోహాను 1:9 -** మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

3.11 **హెబ్రీ 9:14 -** నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

<u>వాక్యము ద్వారా</u>

3.12 **ఎఫెసీ 5:27** - క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

3.13 **యోహాను 17:17** - సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము (పరిశుద్ధ పరచుము) నీ వాక్యమే సత్యము.

<u>ఐదు రకముల పరిచర్య ద్వారా</u>

3.14 **ఎఫెసీ 4:13** - పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులను గాను, ఉపదేశకులు గాను నియమించెను.

<u>శిక్షింపబడుట ద్వారా</u>

3.15 **హెబ్రీ 12:10** - వారు కొన్నిదినములమట్టుకు తమ కిష్టము వచ్చినట్లు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలుకొరకే ఆయన శిక్షించుచున్నాడు.

## 4. పరిశుద్ధత ఎందుకు అవసరము

<u>ఆరాధించుటకు</u>

4.1 **1 దినవృ. 16:29** - పరిశుద్ధాలంకారములో ఆభరణములను ధరించుకొని ఆయన ఎదుట సాగిలపడి.

**కీర్తనలు 96:9** - పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాకు నమస్కారముచేయుడి.

<u>దేవుని రెండవ రాకడలలో ఎత్తబడుటకు :</u>

4.2 **2 పేతురు 3:11** - దేవునిదినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను.

<u>ఘనత నిమిత్తమైన పాత్రగా నుండుటకు :</u>

4.3 **2 తిమోతి 2:21** - ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను పవిత్రపరచుకొనిన యెడల వాడు పరిశుద్ధ పరచబడి యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును.

**స్వాస్థ్యములో పాలుపొందుటకు**

4.4 **అపో॥కా॥ 26:18** - పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను.

**మన పిలుపులో నుండుటకు**

4.5 **1 కొరింథి 1:2** - కొరింథులోనున్న దేవుని సంఘమునకు అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికి.

4.6 **1 థెస్స 4:7** - పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.

**దేవుని చిత్తములో నుండుటకు**

4.7 **1 థెస్స 4:4** - మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అనుజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము.

**దేవుని అనాది సంకల్పము నెరవేర్చుటకు :**

4.8 **2 థెస్స. 2:13,14** - ప్రభువువలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధ పరచుట వలనను మీరు, సత్యమును నమ్ముటవలనను, రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను.

4.9 **ఎఫెసీ 1:6** - మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

**ప్రభువును చూచుటకు**

4.10 **హెబ్రీ 12:14** - అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండా  ఎవడును ప్రభువును చూడడు.

**దేవుని సేవ చేయుటకు**

4.11 **రోమా 12:1** కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతనుబట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

## 5. పరిశుద్ధతను గూర్చి దేవుని వాగ్దానాములు

5.1 హెబ్రీ 13:20 - గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసుక్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక.

5.2 యూదా 24 - తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువబెట్టుటకును శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా మహిమయు, మాహాత్మ్యమును ఆధిపత్యమును అధికారమును యుగములకును, పూర్వమును ఇప్పుడును సర్వయుగములును కలుగును గాక.

## 6. పరిశుద్ధతను గూర్చిన ముఖ్యమైన హెచ్చరికలు

6.1 1కొరింథి 3:17 - ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది. మీరు ఆ ఆలయమై యున్నారు.

6.2 ప్రకటన 7:14 - వీరు మహాశ్రమలనుండి వచ్చినవారు. గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి.

## 7. ముగింపు

2 కొరింథి 7:1 - ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసి కొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.

**- రెవ॥ డా॥ జాన్ సోమయ్య**
సీనియర్ పాస్టర్
తెలుగు క్రైస్తవ సంఘం - కువైట్